SANKAR FOUNDATION
EYE HOSPITAL
Committed to the Community




**అన్ని కంటి వ్యాధులకు స్పెషలిస్ట్‌లున్న కంటి ఆసుపత్రి**

# రెటీనా



**మీరు షుగర్ వ్యాధి (DIABETES) తో కనీసం 3 సం.ల నుండి బాధపడుచున్నారా ...... !**

అయితే..... మీ కంటికి డయాబెటిక్ రెటినోపతి అనే జబ్బు వలన చూపు శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉందని మీకు తెలుసా?

రక్తములో ఇన్సులిన్ పరిమాణము తగ్గుట వలన చక్కెర పరిమాణము (Blood Sugar Level) పెరుగును. దీనినే చెక్కెర వ్యాధి అంటారు. చక్కెర వ్యాధి వలన శరీరములో రక్తనాళములతో పాటు కంటిలోని రక్తనాళాలలో మార్పులు వస్తాయి. చక్కెర వ్యాధి అదుపునకు Insulin లేదా మాత్రలు తీసుకొనే రెండు వర్గములలోను ఈ మార్పులు సంభవిస్తాయి. **సకాలములో కంటి వైద్యం చేయించుకోని యెడల శాశ్వతముగా కంటి చూపు మందగించవచ్చును.**

**డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి ?**

చక్కెర వ్యాధి వలన కంటిలో రక్తనాళములో వచ్చు మార్పుల వలన రెటీనా కణజాలమునకు సరిపడినంత ఆక్సిజన్ అందకపోవటం వలన రెటీనా దెబ్బతింటుంది. దీనివలన రెటీనా వాపు, కొన్ని సందర్భాలలో రక్తనాళములు చిట్లి, రక్తము గూడుకట్టుట, చివరి దశలో రెటీనా పొరవీడిపోవుట జరుగును.